

వివరాలు మెయిన్‌లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 21 జనవరి, 2025 | పేజీలు : 6


## జాబితాలోపేర్లు లేకుంటే ఆందోళన వద్దు

నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి



వివరాలు మెయిన్‌లో

## బ్యాంకింగ్ సేవలు అభినందనీయం

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వివరాలు మెయిన్‌లో

## వదంతులు నమ్మొద్దు



వివరాలు మెయిన్‌లో

యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

# కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో
# అవినీతి దందా...

### డాక్యుమెంట్ రైటర్లను మధ్యవర్తులుగా పెట్టి అవినీతికి పాల్పడుతున్న అధికారులు
### కనీసం రెండుశాతం నుండి పదిశాతం వరకు వసూళ్లు
### లంచం ఇవ్వనిదే పనికాని వైనం




**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతినిధులు మారిన ఈ కార్యాలయంలో మాత్రం అవినీతి రిజిస్టర్ అయింది. కోదాడ ఎంఎల్‌ఏగా పద్మావతిరెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన రోజునే కోదాడలో ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ అధికారులు అవినీతికి పాల్పడితే సహించమని ప్రకటించినప్పటికీ కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం అవినీతి కొనసాగుతూనే ఉంది. ప్లాట్లు, ఇల్లు కొన్నవారు సిబ్బందికి లంచం ఇవ్వనిదే పనికాని పరిస్థితి నెలకొంది. అన్ని సక్రమంగా ఉన్న రిజిస్ట్రేషన్ జరగాలంటే ముడుపులు చెల్లించుకోవాల్సిందే. కార్యాలయంలో అటెండర్ నుండి మొదలుకొని సబ్ రిజిస్ట్రార్ వరకు జేబులు నింపుకుంటున్నారు. ఇదంతా పబ్లిక్‌గా జరుగుతున్న జగమెరిగిన సత్యమైనప్పటికీ ఎవరు నోరు మెదపని పరిస్థితి కనిపిస్తుంది. జిల్లా స్థాయి అధికారులు నిత్యం కోదాడకు తిరుగుతున్నప్పటికీ ఈ కార్యాలయం వైపు మాత్రం కన్నెత్తిచూడని పరిస్థితి దాపురించింది. దీన్ని అదునుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు అవినీతి దందాను కొనసాగిస్తున్నారు.

### కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పోస్టింగ్ ఒక వరం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగుతున్న ప్రాంతం కోదాడ. ఈ కార్యాలయంలో నిత్యం రిజిస్ట్రేషన్ల పరంపర కొనసాగుతూనే ఉంది. కాగా ఈ కార్యాలయంలో పోస్టింగ్ కోసం ఉద్యోగులు పోటీపడుతున్నారు. ఈ కార్యాలయంలో ఏ స్థాయిలో పోస్టింగ్ ఐనా ఒక వరం లాంటిందని చెప్పుకుంటున్నారు. జీతం కంటే అవినీతిపరంగా వచ్చే ఆదాయం ఎక్కువగా ఉండటంతో ఉద్యోగులకు ఈ కార్యాలయంలో పోస్టింగ్ కోసం పోటిపడుతున్నారు. కార్యాలయ ఉద్యోగులంతా రోజువారి దందాను సాయంత్రం వరకు పోగు చేసుకుని పెద్ద సారు వాటను ఆయనకు అప్పగించి మిగతాది పోగులు వేసుకుని పంచుకున్నట్లు సమాచారం. మరిన్ని డబ్బులు వచ్చే రిజిస్ట్రేషన్ ఉంటే రాత్రి 12 గంటల వరకు కూడా ఉద్యోగులు అందుబాటులో ఉంటారని గుస గుసలు వినిపిస్తున్నాయి.

### డాక్యుమెంట్ రైటర్లు... ఏజెంట్లు మధ్యవర్తులుగా....

ఇల్లు ఇళ్ల స్థలాలు క్రయ విక్రయాలు జరిపే వారు దస్తావేజుల తయారికి డాక్యుమెంట్ రైటర్లు దస్త్రాన్ని తయారు చేయడంతో పాటు కార్యాలయంలో ముట్ట చెప్పాల్సిన పైకాన్ని కూడా వారే నిర్ణయించి ఇంత మొత్తంలో సమర్పించుకుంటూనే మీ రిజిస్ట్రేషన్ అవుతుందని తెలియజేస్తారు. పిమ్మట కార్యాలయంలోకి వెళ్లి కార్యాలయంలో పెద్ద సారు లేదా కీలకమైన ఓ ఉద్యోగిని సంప్రదించి ఫలాని దస్తావేజు నెంబర్ ఫైల్ వస్తుంది. దానికి ఇంత పర్సంటేజీలో ముట్టచెప్పుకుంటారని తెలియపరుస్తారు. అవసరమైతే ఆ మొత్తాన్ని తన నుండే ఇస్తానని సంప్రదింపులు జరిపి దందాను కొనసాగిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతున్న పట్టించుకునే అధికారులు లేకపోవడం గమనర్హం. అంతో ఇంతో కూడా పెట్టుకుని ఎంతో కొంత జాగా కొనుక్కోవాల్సిన మద్యతరగతి వారు సహితం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈ పర్సంటేజీని చెల్లించాల్సిందే. లేని పక్షంలో ఏదో ఒక కొర్రి పెట్టి రిజిస్ట్రేషన్ నిలుపుతారని మద్యవర్తులు హెచ్చరిస్తారు. దీంతో చేసేదేమి లేక పర్సంటేజీ చెల్లించి రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నామని పలువురు బహిరంగంగా వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు సబ్ రిజిస్టార్‌లో జరుగుతున్న అవినీతి దందాపై కన్నేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వివాహ వేడుకకు కెటిఆర్‌ను ఆహ్వానించిన కంకణాల



**ప్రజాపక్షం/చింతపల్లి :** మాజీ జడ్‌పిటిసి, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి కుమార్తె వివాహానికి హాజరవాలని కోరుతూ సోమవారం ఆయన కెటిఆర్‌కు పెళ్లిపత్రికను అందించారు. ఫిబ్రవరి రెండవ తేదీన జరిగే కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి కుమార్తె సౌమ్య, అనిల్ వెంకట్‌రెడ్డి వివాహ వేడుకలకు కుటుంబ సమేతంగా హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ సోమవారం బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుని కంకణా వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలసి శుభలేఖ అందించి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మంత్రి కోమటిరెడ్డి
- పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన



వివరాలు మెయిన్‌లో

## 21 నుండి గ్రామసభలు

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి 4 పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేయబడును కావున గ్రామసభలలో గ్రామ ప్రజలందరూ పాల్గొని లబ్ధిదారుల ఎంపికకు సహకరించగలని మండల ప్రత్యేక అధికారి రాజారాం కోరారు. సోమవారం మండల పరిషత్ జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఒరాములు నాయక్, డిప్యూటీ తహసిల్దార్ ఎస్‌కె షఫీయుద్దీన్, ఎంపిఒ లోకేశ్వర్ రెడ్డి, ఆర్‌ఐ మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వాహనాదారులకు హెల్మెట్ తప్పనిసరి



ప్రజాపక్షం/కోదాడ: ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలానీ అన్నారు. సోమవారం జాతీయ రహదారి భద్రత వారో త్సవాలలో భాగంగా కోదాడ పట్టణంలోని ఆర్టిఐ కార్యాలయంలో వాహనదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడిపితే మీ కుటుంబాలకు దూరం అవుతారని, ఖచ్చితంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి వాహనం నడపాలని, కారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాలను అధిక స్పీడ్‌తో, ఓవర్ లోడుతో నడపరాదని అన్నారు. అనంతరం వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాపక్షం/మునగాల: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పథకాల పేరిట ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నట్టేట ముంచుతున్నాడని బిఆర్ఎస్ మండల నాయకులు ఎస్ కె రంజాన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో ఎలాంటి పథకాలు నోచుకోలేదని, ఎకరం లోపు ఉన్న నిరుపేదలకు కూడా వ్యవసాయ కార్మికులకు 12వేలు వర్తింప చేయలని, బడా రైతులకు మాత్రం రెండు లక్షల రుణ మాఫీ ఇచ్చి, రైతు భరోసా ఇచ్చి, నిరుపేదలైన చిన్న, సన్నకారు రైతులకు ఎలాంటి పథకాలు ఇవ్వ క అన్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు అందజేయాలని కోరా రు. ఇప్పటికైనా ప్రభుత్వం అందరికీ పథకాలు వర్తింపజేసి నిరుపేదలను ఆదుకోవాలన్నారు.

## గ్రామ సభలకు సిద్ధం

ప్రజాపక్షం/గుండాల: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాలను అమలు చేయనున్న నేపథ్యంలో నేటి నుండి 24వ తేది వరకు అన్ని గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలకు అన్ని ఏర్పా టు పూర్తి చేయడం జరిగిందని ఇంచార్జీ ఎంపిడివో శంకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 నుండి 24 వరకు ఆయా గ్రామాలలలో నిర్వహించే గ్రామ సభల ద్వారా పథకా లకు అర్హులైన వారిని ఎంపిక చేసే ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైన ఏ పథకం కోసం అయిన లబ్ది చేకూరడం కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తే గ్రామ సభలలోనే వారికోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులు చేసుకొని రసీదు పొంద వచ్చని తెలిపారు.

## కొబ్బరికాయల పూజా సామాగ్రి విక్రయాలకు బహిరంగ వేలం

ప్రజాపక్షం/నల్లగొండటౌన్: పట్టణంలోని పానగల్ లో గల శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 24న కొబ్బరికాయలు పూజ సామాగ్రిని విక్రయించేందుకు బహిరంగ వేలం వేయాలని నిర్ణయం చేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రాపోలు బాలకృష్ణ వెల్లడించారు.అవకాశాన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వేలం పాట రెండు సంవత్సరాల కాల వ్యవధి పాటు ఉంటుందని వేలం పాటలో పాల్గొనే

## వేసవిలో విద్యుత్ కోతల నివారణకు ప్రత్యేక కార్యాచరణ



చీఫ్ ఇంజనీర్ అట్లూరి కామేష్

ప్రజాపక్షం/తుంగతుర్తి: వేసవి కాలంలో విద్యుత్ కోతల నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను ప్రారంభించినట్లు టిజిఎస్‌పిడిసిఎల్ చీఫ్ ఇంజనీర్, ప్రత్యేక అధికారి అట్లూరి కామేష్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని అడివెంల, తుంగతుర్తి ప్రాంతాల్లో జరుగుతున్న ప్రాజెక్టు పనులను సూర్యాపేట సూపరింటెండెంట్ ఇంజనీర్ బి ఫ్రాంక్లిన్, డిఇ ఎల్ శ్రీనివాస్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల మెరుగుదల, పెరుగుతున్న లోడ్ డిమాండ్‌లను తీర్చడానికి అడివెంల సబ్ స్టేషన్‌లోని 5ఎంవిఎ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌లను అధిక సామర్థ్యంగల 8ఎంవిఎ ట్రాన్స్ ఫార్మర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. 33కెవి లైన్ల బలోపేతం కోసం ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, విశ్వసనీయతను మెరుగుపర్చడానికి 8 నెంబర్ల అదనపు 33కెవి ప్రతిపాదనలు పరోగతిలో ఉన్నట్లు చెప్పారు. 11కెవి లైన్ పనులు వేసవి, రబీ సీజన్‌ల అవసరాలకు అనుగుమంగా పంపిణీ నెట్‌వర్క్ మెరుగు పర్చడానికి 18నెంబర్ కొత్త 11కెవి ఫీడర్లను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. గిష్ట డిమాండ్ సీజన్‌లో కూడా వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను అందిస్తామన్నారు. వేసవి భారాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మౌళిక సదుపాయాలు సంసిద్ధతను నిర్దేశిస్తూ ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి ప్రారంభానికి ముందే ప్రణాళిక సదుపాయాలు బాగా పని చేసేలా చేసుకోవాలని, నాణ్యతలో రాజీపడకుండా పనులు వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జానకిరెడ్డి, బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ లను వెంటనే నేరవేర్చాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతు బంధు రూ. 15వేలు ఇస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు రూ. 12వేలు ఇస్తామని రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మంగళవారం నల్గొండలో తలపెట్టిన రైతు మహాధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం రాజకీయ కుట్రని ఆరోపించారు. పంచాయతీ ఎన్నికలు జరపక గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు సరైన ప్రణాళిక లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డుల మంజూరులో స్పష్టత లేక ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు ఆత్మీయ భరోసాలలో రాజకీయ జోక్యం లేకుండా నిరుపేదలకు పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకుడు నాయిని శ్రవణ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు గుండెబోయిన లింగం యాద వ్, జబ్బుయాదయ్యయాదవ్, రమావత్ శ్రీను, ఎటెల్లి రాంబాబు, యాదయ్య పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ ధర్నాలు




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాలు చేస్తున్నారని మండలంలోని బొర్రాయిపాలెం, అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభు త్వం పేదలకు రేషన్‌కార్డులు అందిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారాలు చేస్తుందన్నారు. అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 21 నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నందున అర్హులైన వారందరు గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ భిక్షపతి, నాయకులు సైదాచారి, కందుల మధుసూదన్ రెడ్డి, వీరయ్య, జానకిరెడ్డి, భార్గవ్‌రెడ్డి, మధు, ఆంజనేయులు, సురేష్, వీరశేఖర్, సురేష్, సతీష్, రామచంద్రు, వెంకటయ్య, సైదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చయ్య, మధు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, మత్తు మందులపై విద్యార్థులకు అవగాహన




కోదాడ పట్టణ సిఐ రాము

ప్రజాపక్షం/కోదాడ: యువత చెడు వ్యసనాల బారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోదాడ పట్టణ సిఐ రాము అన్నారు. కోదాడ పట్టణంలోని కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అదేశాల మేరకు సైబర్‌నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తు మందుల, గుట్కాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని, యువతి, యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికావద్దని, బ్యాంకు ఖాతా, ఓటిపి, వ్యక్తి గత వివరాలు ఇతరులకు చెప్పవద్దని సూచించారు. ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసు లకు సమాచారం ఇచ్చి మాకు సహకరించాలన్నారు. డ్రైవింగ్ లైసన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించవద్దని అన్నారు. అనంతరం పోలీస్ కళాజాత వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హదస్సారాణి, వైస్ ప్రిన్సిపాల్ అప్పారావు, ఎస్ఐ లింగయ్య, కోదాడ షీటీం ఎఎస్ఐ కృష్ణమూర్తి, కానిస్టేబుల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 22న ఆలేరు పివైఎల్ ఐక్యత సభ



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: ఈనెల 22న ఆలేరు పట్టణంలో జరిగే పివైఎల్ ఐక్యత మహాసభకు యువత పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. విచ్చలవిడిగా మత్తు పదార్థాలు, బెల్ట్ షాపులు, మాదకద్రవ్యాలు, గంజాయి లభ్యం కావడంతో యువత చెడు వ్యసనాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పాలకులు అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వీరబోయిన లింగయ్య, పెద్దింటి అశోక్ రెడ్డి, దండి ప్రవీణ్, రాజేష్, మునిష్, కార్తీక్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిఎలను విడుదల చేయాలి




ప్రజాపక్షం/సూర్యాపేట: పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లులు, డిఎలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాపర్తి రామనర్సయ్య, ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్నలు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ వయస్సు పెంచే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని, 317జీవో బాధితులకు సరైన పద్ధతిలో న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బడుగుల సైదులు, శిరగాని యాకయ్య,హనుమంతరావు, వెంకటేశ్వర్లు,జానయ్య, వెంకటనారాయణ, రవికుమార్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపిపి యాదగిరికి నివాళి



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : ఆకస్మత్తుగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మరణించిన నార్కట్ పల్లి మండల ప్రజా పరిషత్ మాజీ వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి పార్థివ దేహానికి తెలంగాణ రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతో పాటుగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పాశం శ్రీనివాస రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిద్దిరాములు మృతి పార్టీకి తీరని లోటు



ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంఘీ సిద్దిరాములు మృతి బాధాకరయని ఆయన మృతి వారి కుటుంబానికి, పార్టీకి తీరని లోటు అని ఏలూరి రాంరెడ్డి అన్నారు. సోమవారం సిద్దిరాములు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి వేణు గోపాల్‌యాదవ్, మాజీ ఎంపిటిసి రాంచంద్రు, శ్రీను, భాస్కర్, వెంకన్న ఉన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటే శ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కల్లుగీత వృత్తిపై సుమారు 5లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. వృత్తిలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడంతో పాటు గాయాలై వికలాంగులుగా మారుతున్న బ్రతుకుదెరువు కోసం ధైర్యం చేసి వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. ప్రమాదాల నివా రణకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య రక్షణ కవచం పేరుతో సెప్టీ కిట్లను అందజేస్తున్న ందుకు ధన్యవాదాలు తెలిపారు. వాటిని పూర్తి స్థాయిలో అందరికి అందించాలన్నారు. ఏడాదికాలంగా రాష్ట్ర వ్యాప్తంగా తాటిచెట్లపై నుండి పడి మరణించిన, గాయాలైన వారికి సుమారు 7 కోట్ల 97లక్షలను వెంటనే విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్, ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, సంఘం నాయకులు భిక్షం, కృష్ణ, జనార్ధ్, వెంకన్న, ఇస్తారి, మల్లయ్య పాల్గొన్నారు.

# డిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పబ్బతి వెం కటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కొచ్చర్ల వేణు, ఉపాధ్యక్షులుగా జి వెంకటేశ్వర్లు, జె రమణ, జి ఆనంద్, భాస్కర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా,రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రైనేజి కాల్వ నిర్మాణానికి వినతి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మురుగునీరు రోడ్డుపై రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భాజపా పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి అన్నారు. సోమవారం 13వ వార్డులోని పూలతోట ఏరియాలోని జూలూరి అశోక్ వీధిలో డ్రైనేజీ కాల్వలు నిర్మించాలని భాజపా నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మురుగు నీరు రోడ్డుపై పారడంతో ప్రజలు, వాహన దారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు సంకరమద్ది సత్యనారాయణరెడ్డి, నాయకులు జూలూరి అశోక్, రాంమూర్తి, తాళ్ళ నరేందర్ రెడ్డి, నాగయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంపు కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్ లో ఈనెల 22 బుధవారం జరగనున్న ఉచిత హెల్త్ క్యాంపు కరపత్రాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్,మాజీ జడ్ పిటిసి రాపోలు నర్సయ్యలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపోలో వైద్యశాల వైధ్యులు గుండె, కిడ్నీ, ఎముకలకు సంబంధించిన డాక్టర్లు ఈ ఉచిత క్యాంపులో పాల్గొంటారని తెలిపారు. సంబంధిత పరీక్షలు చేసి వైద్యం అందిస్తారన్నారు. ఉచిత హెల్త్ క్యాంపును పట్టణ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమయంలో సతీష్,కృపానందం,ఉదయ్‌బాబు, పిలిఫ్ఫి, ఇమ్మానియోల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల పేరుతో ప్రభుత్వం కాలయాపన

## తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు



**ప్రజాపక్షం/మునగాల:** కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాల అమలు జరప కుండా కాల యాపన చేస్తోందని తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వ రరావు ఆరోపిం చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెం టీల లో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మి కులకు 12వేలు, రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని, వాటిని అమలు చేయకుండా ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామాల్లో సర్వేల పేరుతో కాల యాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథ కాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26 నుండి రేషన్‌కార్డులు అందిస్తామని ప్రకటించి గ్రామాల్లో, పట్టణాల్లో అధికారులు సర్వేలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలలో గ్రామ పంచాయతీ, మున్సి పల్ అధికారులకు వచ్చిన రేషన్‌కార్డు జాబితా ఏ ప్రతిపాదకన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతివృత్తి దారులకు ఫించన్లు పెంచాలని డిమాండ్ చేశారు.

# మంత్రి పొన్నంను కలిసిన మలిదశ ఉద్యమకారులు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఉద్యమకారుల జెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో బిసి సంక్షేమ, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు, 250 చదరపు గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం, రూ. 25వేల పెన్షన్ ఇవ్వాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య, ఉన్నారు.

# స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/దేవరకొండ :** ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్, ఎస్‌బిఐ ఎస్సి, ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ట్రేడ్ యూని యన్ భావజాలం కలిగిన ఓబిసి వర్గాల ప్రతినిధి, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటిని జన్మదినం సందర్భంగా శాలువా, పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌బిఐ, ఎస్‌యూహెచ్‌సి ప్రధాన కార్యదర్శి, ఏఐఎస్‌బిఐఎస్‌ఎఫ్ అధ్యక్షులు శ్రీరాం, ఎస్‌బిఐ ఎస్‌యూహెచ్‌సి అధ్యక్షులు శ్రీధర్, ఎస్సి, ఎస్టి రాష్ట్ర అధ్యక్షులు సూర్యం, ప్రధాన కార్యదర్శి భార్గవ్‌కుమార్, డిజిఎస్ శాండిల్య, కోశాధికారి మల్లిఖార్జున్, ఏజిఎస్ రవి, ఏజిఎస్ భాస్కర్; డిజిఎస్ సంతోష, ప్రసాద్, ఎస్సి, ఎస్టి డిజిఎస్ బాబు, చీఫ్ మేనేజర్ రామ్మోహన్, రతన్, రమేష్, ఉన్నారు.

# ఉపాధ్యాయులకు ఐడి కార్డులు అందజేత



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల ఉపాధ్యాయులకు ఐడి కార్డ్స్ పంపిణీ కార్యక్రమం శనివారం పిఆర్‌టియుటిఎస్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఐడి కార్డులను పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతుల మధుసూదన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్, నారాయణపూర్ మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉదయ, వేణుగోపాల్, సురేందర్ రెడ్డి ఉష, నారాయణపూర్ మండల శాఖ అధ్యక్షులు నంద్యాల చలపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోర్నాల రాము, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కాలం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా మండల బాధ్యుల, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**ప్రజాపక్షం/చింతపల్లి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామ ఉన్నత పాఠశాలలో సోమవారం టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై దాడి చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు బి వెంకటేషం, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, వాణికుమారి, భాగ్యలక్ష్మి , శ్రీలత, పద్మ, హేమ, సువర్ణ, సుమలత, అన్నపూర్ణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజాపాలన కాదు..ప్రజావ్యతిరేక పాలన

**ప్రజాపక్షం/డిండి :** అమలు గానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తామని ప్రజలను మభ్యపెడుతూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ అన్నారు. సోమవారం బిజెపి డిండి మండల శాఖ ఆధ్వర్యంలో డిండి ఎంపిడిఒ కార్యాలయం ఎదుట అర్హులందరికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడివో వెంకన్నలకు వినతి పత్రం అందజేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలునాయక్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, రైతులందరికి రైతు బంధు ఇవ్వాలని అన్నారు. కౌలు రైతులందరికి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరాలనికి రూ. 12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ లీడర్లను నిలదీస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింహారావు, డిండి మాజీ ఎంపిటిసి రాధిక, బిజెపి దళిత మోర్చా జిల్లా నాయకులు కొండల్, గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్,కోదాడ నియోజకవర్గాలను తమ మార్కు అభివృదితో దూసుకుపోతున్న భారీనీటిపారుదల, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డిల చాయా చిత్రములతో, హుజూర్‌నగర్ నియోజకవర్గ ముఖ్యనాయకుల చాయా చిత్రములతో టిపిసిసి జాయింట్ సెక్రట్రీ,ఉస్మానియా జేఏసి నాయకులు చామకూరి శ్రీదర్ ముద్రింపజేయించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్,రాష్ట్ర నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు,భూక్యా మంజీనాయక్,గల్లా వెంకటేశ్వర్లు,కారింగుల వెంకటేశ్వర్లు,ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, కుక్కడపు మహేష్ గౌడ్,కోలపూడి యోహన్,కోడి ఉపేందర్,బెల్లంకొండ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్నా పాలకులకు పట్టదా?



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** గత పది సంవత్సరాల నుండి అనేకమంది ప్రజలు ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా అని, ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణం భువనగిరి ఐటిఐ దగ్గర జాతీయ రహదారిపైన అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సోమవారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం పెంచికల్ పహాడ్ తోపాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా నర్సింహ, అమరెందర్ పాల్గొని మాట్లాడుతూ రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి భువనగిరికి ఇతర ప్రాంతాలకు నిత్యం వివిధ అవసరాల కోసం విద్య, వైద్యము, ఉపాధి, వ్యాపారము, చేతివృత్తిదారులు, రైతులు, వ్యవసాయ కూలీలు వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మా, అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కోకన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, సిల్వేరు మధు, కళ్లెం సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైచైర్మన్ అబ్బగాని వెంకటేశం, భువనగిరి మండలం మాజీ ఎంపిపి కేశపట్నం రమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పెంచికలపహాడు మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప, బాల్ద ఐలయ్య, వీరవెల్లి మాజీ ఎంపిటిసి రాచమల్ల లక్ష్మి, కేర్చిపల్లి మాజీ సర్పంచి దయ్యాల విజయ, సింగిల్ విండో డైరెక్టర్ చింతల వెంకటరెడ్డి, ఆయా గ్రామాలకు సంబంధించిన వాకిటి వెంకటరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

# పాఠదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/మోటకొండూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వే పూర్తి పారదర్శకంగా చేపట్టడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. ఆయన సోమవారం మోటకొండూర్ మండలంలోని మాటూరులో రైతుభరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. సాగుకు యోగ్యం కాని భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఎంపిక కూడా అంతే ముఖ్యమన్నారు. భూభారతి (ధరణి ) పోర్టల్ నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా వర్తిస్తుందన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శాంతిలాల్, ఎంపిడిఒ ఇందిర, వ్యవసాయాదికారి రమాదేవి, ఎపిఒ అరుణకుమారి, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి సాయికుమర్ తదితరులు పాల్గొన్నారు.



# సాగుభూములకే రైతు భరోసా

## అదనపు కలెక్టర్ గంగాధర్

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందజేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో, రెవిన్యూ సిబ్బందితో సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుకు అనుకూలం లేని కమర్షియల్ భూములను, సాగు రికార్డుల నుంచి తొలగించి సాగుకు అనుకూలమైన భూములకే రైతు భరోసా అందజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, ఎంపిడిఒ రాములు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కె సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలోని స్థానిక 3వ వార్డు యందు రూ.5లక్షలు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు స్థానిక 4వ వార్డు యందు రూ.5లక్షలు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో అంతర్గత మురికి కాలువ (యుజిడి) నిర్మాణ పనులకు చైర్‌పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు చింతల కిష్టయ్య, నాయిని అరుణ పూర్ణచందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.కొండలరావు, అధికారులు, నాయకులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/ఆత్మకూరు (ఎం) :** మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా నాయకుడు తడిసిన మల్లారెడ్డి సహకారంతో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సంక్రాంతి సందర్భంగా ఆదివారం ముగిశాయి. ఇందులో 70 మ్యాచులు అడగా మొదటి బహుమతి రూ.20,016, షీల్డ్, ఫ్రెండ్స్ యూత్ పుల్లయిగూడెం, రెండోవ బహుమతి రూ.10016, షీల్డ్ రహీంఖాన్ పెట్ యూత్, మూడవ బహుమతి రూ.6016, షీల్డ్ మోత్కూరు (వేంకటేశ్వర కాలని), నాల్గవ బహుమతి రూ.3016, షీల్డ్ రాయిపల్లి యూత్ గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎసిపి బొట్టు క్రిష్ణయ్య, ఆత్మకూరు(ఎం) ఎస్.ఐ కృష్ణయ్య, గ్రామ పెద్దలు బత్తిని యాదగిరి, కృపాకర్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, అర్గనైజర్స్ వేణు, మహేష్, పద్మారెడ్డి, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక కోసం నేటి నుండి గ్రామసభలు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఎంపిక కోసం ఈనెల 21 నుండి 24 వరకు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలలో లబ్ధిదారులు తమ ఎంపిక చేసుకున్న పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివొ వై.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపిడివొ విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు కొరకు గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని పథకాలను ఎంపిక చేసుకోవాలని కోరారు.

# నేషనల్ జ్యూరీకి ఎంపికైన ఉపాధ్యాయుడికి సన్మానం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు, ఈ విద్యా సంవత్సరం రాష్ట్రం నుండి నేషనల్ జ్యూరీకి ఎంపికైన సందర్భంగా ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాంకు నారాయణపురం రైతు వేదికలో జరిగిన బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో హార్టికల్చర్ రాష్ట్ర డైరెక్టర్ ప్రేమ్ సింగ్, గిరిజన ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ సురేష్, అసోసియేషన్ నాయకులు కరంటోతు సురేష్ నాయక్, ఆన్గోత్ మధు నాయక్, కేలోతు మోహన్ నాయక్, అంగోత్ శంకర్ కుమార్ నాయక్, బన్సీలాల్, జగ్రాం నాయక్, భాగ్యనాయక్, తులసిరామ్ నాయక్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులో లచ్చీరాం సోషల్ సర్వీసులోనూ, ఉపాధ్యాయ వృత్తిలో మరియు సంఘం పరంగా అందించిన సేవలలో మంచి గుర్తింపును సంపాదించుకోవడం బంజారా జాతికి గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగస్తులు మరియు రిటైర్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




# పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు

## ఎంపిడిఒ జితేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల వ్యాప్తంగా ఈనెల 21 నుంచి 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలను నిర్వహించనున్నట్లు వలిగొండ మండల ఎంపిడిఒ డి.జితేందర్ రెడ్డి తెలిపారు. ఈనెల 21న అక్కంపల్లి, చిత్తాపురం, దాసిరెడ్డిగూడెం, దుపెల్లి, ఎదుళ్ళగూడెం, గోకారం, గోల్నేపల్లి, కాంచనపల్లి, నర్సయిగూడెం, 22 తేదీన గోపరాజపల్లి, గురునాథ్పల్లి, కర్చుపల్లి, లోతుకుంట, యం.తుర్కపల్లి, మందాపురం, ముద్దాపురం, నాగారం, పులిగిళ్ళ, సంగం, సంగం సోమరం, 23 తేదీన జంగారెడ్డి పల్లి, లింగరాజుపల్లి, మొగిలిపాక, నర్సాపూర్, తాళ్ళగూడెం, రెడ్డిరేపాక, సుంకేశల, వలిగొండ, వర్కట్ పల్లి, వెంటకాపురం, తేదీ 24న జాలుకాల్వ, నెమలికాల్వ, పహిల్వాన్ పూర్, ప్రొద్దుటూర్, వెలవర్తి, వేములకొండ, ఆరూర్, గ్రామాల్లో గ్రామ సభలుంటాయని తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, ఆర్డీవో

**ప్రజాపక్షం/ రామన్నపేట:** అదనపు జిల్లా కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డిలు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి నేటి నుంచి 24వ తేదీ వరకు జరిగే గ్రామసభలకు సంబంధించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విషయాలను గ్రామాల్లో ప్రజలకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపిడిఒ యాకుబ్‌నాయక్, ఎఇఇ పి.గాలయ్య, వ్యవసాయాధికారి అజీన్‌ఖాన్, నీటిపారుదల శాఖ ఇంజనీర్ రాఘువ, ఎంపివొ రావుఫ్‌అలీ, రోహిణి, శోభారాణి, సర్వేయర్ సోని, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** నాలుగవ విడతలో రుణమాఫీ అయిన 108 మంది రైతులకు సంబంధించిన రూ.80,44,606 రూపాయలను వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, రుణమాఫీ అయిన రైతులు కొత్తగా వ్యవసాయ రుణం పొందాలంటే పట్టాదారు పాస్ పుస్తకం నూతన వన్ బి పహాణి, ఇసి జీరాక్స్‌లతోపాటు ఫోటోతో సింగిల్‌విండో కార్యాలయానికి వచ్చి కొత్తగా రుణం పొందాలని రామన్నపేట పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ రామన్నపేట:** చిన్ననాటి మిత్రుడు పాక స్వామి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన క్లాస్‌మెంట్స్ అందరూ వచ్చి పాక స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి తల్లి, భార్యకు ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో మిత్రులు కొమ్మగోని బుచ్చిదాస్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, జనార్ధన్, నాగరాజు, బాలస్వామి, నరసింహా, సిహెచ్. స్వామి, వెంకటేశం, జానాచారి, కొండ లింగారెడ్డి, ఎర్ర శ్రీశైలం, చింతకింది వెంకటేశ్‌గౌడ్, బాల మల్లేష్, గొర్ల సత్యనారాయణ, బోగి రమేష్, మహేష్, రవీందర్, అనంతచారి, మల్లం నరసింహగౌడ్, సునీత, దుద్యాల మంజుల తదితరులు పాల్గొన్నారు.

